న్యాయం, ధర్మం దక్కాలన్నదే పాపన్న ఆశయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



పాపన్న గౌడ్ విగ్రహ అవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఆగస్టు 18 : బహుజనులకు రాజ్యాధికారం, న్యాయం ధర్మం దక్కాలన్నాదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాయాదవ్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీసింగ్ అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కంటోన్‌పల్లి, కుప్పగండ్ల గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలు అవిష్కరించారు. పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం గోల్కొండ కోటపై దండయాత్ర చేసి బడుగుల జెండా ఎగురవేసిన మహానీయుడు పాపన్న గౌడ్ అన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలన్నారు. పాపాన్న గౌడ్ జయంత్రి సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మిషన్ భగిరథ మాజీ వైస్‌చైర్మన్ వెంకటేశ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజుగౌడ్, జంగయ్యగౌడ్ ఉన్నారు.

బాలస్వామి మృతి బాధాకరం

- భౌతికాయం వద్ద ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నివాళ్లు

బాలస్వామి భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

చారకొండ, ఆగస్టు 18 : మండలంలోని జూపల్లి మాజీ ఎంపీటీసీ బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆదివారం ఆయన భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ బాలస్వామి మృతి తీరని లోటని, ఆయన కళాకారుడిగా, ప్రజాప్రతినిధిగా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. అదే విధంగా వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు కుటుంబాన్ని పరామర్శించి రూ. 50వేలు, సంజీవయాదవ్ రూ. 10వేలు ఆర్థికసాయం చేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ నేత విజయ్‌గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్, నాయకులు రాములుయాదవ్, ముస్తఫముజ్జు, సాంబయ్యగౌడ్, పుట్టరాంరెడ్డి, ఐజాక్, జగపతి తోపాటు వివిధ గ్రామాల నుంచి నాయకులు తరలివచ్చారు.

మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి మృతి తీరని లోటు

కల్వకుర్తిలో ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కల్వకుర్తి, ఆగస్టు 18 : కల్వకుర్తి పట్టణంలో ఆదివారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఎడ్మ కిష్టారెడ్డి అభిమాన సంఘం, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గిరిజన గురుకుల పాఠశాల, పాలమూరు చౌరస్తాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిత్రపటాలకు పలువురు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిషలు శ్రమించిన ఎడ్మ కిష్టారెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎడ్మ అభిమానులు తీర్మానించారు. కార్యక్రమాల్లో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, సూర్యప్రకాశ్‌రావు, గోవర్ధన్, మాధవరెడ్డి, తాహేర్, రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఆగస్టు 18 : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మకిష్టారెడ్డి మృతి కల్వకుర్తి ప్రాంత ప్రజలకు తీరని లోటని వెల్దండ మండల మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్యగౌడ్, అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎడ్మకిష్టారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, మధుసూదన్‌రెడ్డి, హన్మంతు నాయక్, లింగంముదిరాజ్, అశోక్, ఆనంద్, జంగయ్య, ఆర్కెగౌడ్, శ్రీను, రాజు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, ఆగస్టు 18 : మండలంలోని జూపల్లిలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మకిష్టారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముస్తఫముజ్జు, కమాలోద్దీన్, రామచంద్రి, కొండల్, శ్రీరాములు, అంజయ్య, శ్రీను, జంగయ్య, సుల్తాన్, రామస్వామి, సత్యం, తిరుపతయ్య పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- పంచాయతీలకు నిధుల్లేక ఆగమాగం
- రోడ్లపైనే మురుగు, చెత్తాచెదారం
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు

పెంట్లవెల్లి/ఉప్పునుంతల/వంగూరు, ఆగస్టు 18 : పెంట్లవెల్లి, ఉప్పునుంతల, వంగూరు మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లోని పలు కాలనీల్లో డ్రైనేజీలు, రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ఈగలు దోమల బెడద పెరిగి వ్యాధు లు విజృంభిస్తున్నాయి. ఇండ్ల మధ్యలోనే చెత్తా చెదారం తోపాటు రోడ్డులపై మురుగు నీరు ని ల్వ ఉంటున్నా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెంట్ల వెల్లి సంత బజారు కాలనీలో ఇండ్ల మధ్యనే ప్రతినిత్యం మురుగు పారుతుంది. కాల్వలో చెత్త పడి మురుగునీరు రోడ్డు పైకి పారడంతో దుర్వసన వెదజల్లుతోందని ఆ కాలనీలో ప్రజలు పే ర్కొన్నారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టి తీసుకోళ్తే మురుగు కాల్వల్లో పూడిక తీసి వారం రోజులు గడిచినా మురుగును తొల్లగించడం లేదని ఆరోపిస్తున్నారు. కౌన్సిలర్ కార్పెంటర్ రాము ఇంటి సమీపంలో చిన్నపాటి వర్షానికి మురుగు నీటితోపాటు వర్షపు నీరు రోడ్డుపై పారుతున్న విషయాన్ని పలుమార్లు అధికారులకు దృష్టి తెలుపగా గ్రామపంచాయతీల్లో నిధులు లేవు, మేము ఏమి చేయాలని చెబుతున్నట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. మురుగుతో ఈగలు, దోమలు వృద్ధిచెంది విషజ్వరాలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాపాలకులు స్పందించి మండల కేం ద్రంలో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యాన్ని నిర్మూలించాలని ఆయా కాలనీవాసులు కోరారు.

పెంట్లవెల్లి : 7వ వార్డులో రోడ్డుపై ఉన్న మురుగు నీటిని చూపుతున్న మహిళ

పట్టించుకోని అధికారులు

వంగూరు మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ఆధ్వానంగా తయారైన అధికారులు పట్టించుకోవడంలేదు. వర్షాకాలం కావడంతో ఈగలు, దోమలు తీవ్రమై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా గ్రామాలను పర్యటిస్తున్నారే తప్పా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మార్గం చూపడం లేదు. మండల స్థాయి అధికారైన ఎంపీడీవో సైతం నామమాత్రంగా కార్యాలయానికి వచ్చి పోతుంటారు. కానీ పారిశుధ్యంపై దృష్టి సారించకపోవడం గమన్హారం. వంగూరు మండల కేంద్రంలోని గ్రంథాలయం వెనుక వీధిలో కొన్ని రోజులుగా నీరు నిల్వ ఉండి దోమల బెడుద తీవ్రమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు ఎంపీడీవోనే ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్నప్పటికీ సమస్యను గుర్తించి పరిష్కారం చూపే పరిస్థితిలో వారు లేరని గ్రామస్తులు పేర్కొన్నారు. త్వరలో గ్రామంలో గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రతి వీధిని శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని ఓ వీధిలో నీటి పంపు నీరు వృథాగా పారి చెరువును తలపిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామాలను పారిశుభ్ర ంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఒక్కరూపాయీ ఇవ్వలే..

ఉప్పునుంతల మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. దాదాపు వాన కాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు చాలా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ గాని దోమల నివారణకు గాని ప్రత్యేకాధిరులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయంలో పది రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం ముందు జాగ్రత్తగా నిధులను విడుదల చేసి పది రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు పరిచేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు.

పెంట్లవెల్లి : అమ్మవారిశాల కాలనీలో రోడ్డుపై నిలిచిన మురుగు నీరు, చెత్తచెదారం

సమస్యలు పరిష్కరిస్తాం..

మండల కేంద్రంలోని పలు వార్డుల్లో పారిశుధ్య సమస్యలు నెలకొన్న మాట వాస్తవమే. పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయి. వేగవంతంగా పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతాం.

– సాధిక్, పంచాయతీ కార్యదర్శి, పెంట్లవెల్లి



వంగూరు : తుమ్మలపల్లి ఎస్సీ కాలనీలో చెరువును తలపిస్తున్న వీధి



ఉప్పునుంతల : పెద్దాపూర్‌లో ఇండ్లమధ్య మురుగునీరు నిల్వ

పెంట్లవెల్లి : రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

ఉప్పునుంతల : అయ్యవారిపల్లిలో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

సర్వాయి పాపన్నగౌడ్ నేటి తరానికి ఆదర్శం

- కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్, ఆగస్టు 18 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్‌రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని, పాపన్న నాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి నిజాంఅలీ అప్సర్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, సహాయ బీసీ వెల్ఫేర్‌అధికారి శ్రీరాములు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, శివయ్యగౌడ్, సంజీవ్‌గౌడ్, బాలస్వామిగౌడ్, నేతాజీగౌడ్, వీరేందర్‌గౌడ్, హరీశ్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రాష్ట్ర నాయకులు జెట్టి ధర్మరాజు, గౌడ అన్నల సంఘం నాయకులు బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హజ్ యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

- హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్‌ఫరీద్ అహ్మద్

సమావేశంలో మాట్లాడుతున్న హజ్ కమిటీ సభ్యులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 18 : నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 2025లో హజ్ యాత్రకు వెళ్లదలచిన యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్‌ఫరీద్‌అహ్మద్ కోరారు. ఆదివారం జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల చేయాల్సి ఉంటుందన్నారు. 2025 హజ్‌యాత్ర కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 9వ తేదీ వరకు చేసుకోవాలన్నారు. పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్‌కార్డు, పాన్ కార్డు వంటి సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుదారులు ఏమన్నా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్‌కర్నూల్‌లోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దరఖాస్తు చేసుకోవాలని, సెప్టెంబర్ 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. హజ్‌యాత్రకు వెళ్లదల్చిన వారు వారి పాస్పోర్ట్ వ్యాలిడిటీ 15 జనవరి 2026 వరకు ఉండాలని సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సమావేశంలో హజ్ సొసైటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్‌హఖ్, కార్యదర్శి అలహాజ్, ఇబ్రహీం, అమీర్‌అహ్మద్, నయూంఖాన్, ఎజాస్, సలీమ్, తాహెర్‌లతోపాటు జిల్లా ప్రచార కార్యదర్శి నూరుల్‌హక్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 18 : నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2013-14 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు, నేర్పిన ఉపాధ్యాయులకు ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో అత్యంత క్రమశిక్షణతో జీవితాన్ని గడపాలని పెద్దలను గౌరవిస్తూ ధర్మయుతమైనటువంటి ప్రయాణం కొనసాగించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు పాఠశాలను సందర్శించి తల్లి తర్వాత తల్లిగా పాఠశాలను భావించి పే బ్యాక్ టు స్కూల్ అనే భావనతో పాఠశాలకు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్, గోవిందరెడ్డి, గాలయ్యగౌడ్, ఆంజనేయులు, శివకుమార్, శేఖర్, రమేష్, పూర్వ విద్యార్థులు మునీందర్, సందీప్, శివశంకర్, నాగరాజు, సుధాకర్, రామదాసు, హుస్సేన్, మల్లేశ్, వెంకటేశ్, నరేశ్‌రెడ్డి, మౌనిక, గీత, కవిత, నిర్మల, కల్యాణి బీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాఖీపౌర్ణమి

బల్మూరు, ఆగస్టు 18 : సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరులకు సోదరిమణులు ఉదయం 5:30గంటల నుంచి మధ్యాహ్నం 1:35గంటలకు ఎలాంటి పరిస్థతులల్లో రాఖీ కట్టరాదన్ని జ్యోతిష్యపండితులు ఆదివారం తెలిపారు. మధ్యాహ్నం 1:40 నుంచి రాత్రి వరకు రాఖీ కట్టాలని, మంచి శుభ ఫలితాలు వస్తాయని వారు పేర్కొన్నారు. తేత్రయుగంలో రావణాసురి చెల్లి భద్ర ముహర్తంలో రాఖీ కట్టడంతో సంవత్సరంలోపు రాముని చేతిలో మృతి చెందాడని తెలిపారు. శుభ సమయంలో రాఖీ కట్టి అందరు శుభం గా ఉండాలన్ని సూచించారు.

ఆకాశాన్నంటిన రాఖీల రేట్లు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 18 : దేశవ్యాప్తంగా సోమవారం ప్రతిష్టాత్మకంగా సోదరులు, సోదరిమణుల బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రక్షాబంధన్ పండుగ. అచ్చంపేట పట్టణంలో రాఖీ విక్రయ కేంద్రాలు పుట్టగొడుగుల్లా ప్రతి చౌరస్తాలో ఒకే చోట పదుల సంఖ్యలో ఉండడంతో కొనుగోలుదారులతో సందడి నెలకొన్నది. దీనిని ఆసరాగా చేసుకున్న రాఖీ సెంటర్ల నిర్వాహకులు ధరలను పెంచుతూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE

★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.

NT-332573

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

CHANGE OF NAME

★I, JAMBULA CHANDRAKALAVATHAMMA, R/o H.No. 1-3-100/9/51, BHEEM NAGAR, GADWAL, JOGULAMBA GADWAL, TS-509125. Changed My Name As CHANDRAKALA JAMBULA, W/o. DAVALESHWAR REDDY JAMBULA.

NT-326235

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రారంభమైన నూలు పూర్ణిమ ఉత్సవాలు

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 18 : కల్వకుర్తి పట్టణంలోని భక్తమార్కండేయ సేవా సమితి, కల్వకుర్తి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో 41వ నూలు పూర్ణిమ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ఆదివారం కైలాసం గుట్ట భక్తమార్కండేయ ఆలయం నుంచి ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవతో షోడశ పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం భక్త మార్కండేయ స్వామి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఉన్నారు.

సుభాష్‌చంద్రబోస్ జయంతి

తిమ్మాజిపేట, ఆగస్టు 18 : మండలంలోని చేగుంటలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీహరి, నాయకులు గాలిరాజు, సుమంత్, వివేక్‌రెడ్డి, శివ, సత్యం, గోపి, రాము పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 18 : పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆదివారం కౌండిన్న దళం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌండిన్న దళం మండలాధ్యక్షుడు ఉదయ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భరత్‌గౌడ్, నాయకులు రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 18 : బిజినేపల్లిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పాల్గొని సర్దార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్నగౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బాలరాజుగౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, దశరథం, శ్రీను, చంద్రగౌడ్, మల్లికార్జున్, సుదర్శన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, ఆగస్టు 18 : కల్వకుర్తి మండలం తర్నికల్‌లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని జరుపుకున్నారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సురేశ్‌గౌడ్, పరశురాంగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్,

పాపన్న.. బడుగుల ఆశాజ్యోతి

పాండు, శంకరయ్య, జగన్, భరత్, మహేశ్, అరవింద్ పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఆగస్టు 18 : మండల కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండలాధ్యక్షుడు వివేకనందగౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ, గౌడ్ సంఘం నాయకులు బాలవర్ధన్ గౌడ్, రమేశ్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, లక్ష్మణ్ గౌడ్, నరేందర్‌గౌడ్, శ్రీనుగౌడ్, గిర్కరాముడు గౌడ్, బంగారు గౌడ్, పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 18 : తిమ్మాజిపేటలో ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నాగరాజ్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : పాపన్న చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు